మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :362 ఎడిటర్: గొడిశాల సోమయ్య ఆదివారం 01-06-2025 పేజీలు :8 వెల : 3 రూ



విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066


## గోశాలల ఏర్పాటుకు కమిటీ

### ప్రణాళికలు సిద్ధం చేయాలన్న సీఎం రేవంత్



హైదరాబాద్, మే 31: రాష్ట్రంలో గోశాలల ఏర్పాటుకు సంబంధించి కమిటీని ఏర్పాటు చేయాలని, నిర్ణీత గడువులోగా కమిటీ పూర్తిస్థాయి ప్రణాళికతో రావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో గోశాలల అభివృద్ధి, నిర్వహణ, సంరక్షణపై కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో అధికారులతో ఈరోజు (శనివారం) సీఎం రేవంత్ సమీక్ష సమావేశం నిర్వహించారు. గోసంరక్షణ, నిర్వహణ సులువుగా ఉండేందుకు వీలుగా గోశాలల ఏర్పాటు ఉండాలన్నారు. మొదటి దశలో రాష్ట్రంలోని వెటర్నరీ యూనివర్సిటీ, కళాశాలలు, అగ్రికల్చర్ యూనివర్సిటీ, కళాశాలలు, దేవాలయాలకు సంబంధించిన భూముల్లో గోశాలలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఇందు కోసం అందుబాటులో ఉన్న స్థలాలను గుర్తించాలన్నారు. కనీసం 50 ఎకరాల విస్తీర్ణానికి తగ్గకుండా గోశాలలు ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇరుకు స్థలాల్లో బంధించినట్లుగా కాకుండా మేత మేసేందుకు, స్వేచ్ఛగా తిరిగేందుకు వీలుగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అత్యాధునిక సౌకర్యాలతో గోశాలలు ఏర్పాటు చేసేందుకు పూర్తిస్థాయి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. నిర్వహణ, సంరక్షణలో ధార్మిక సంస్థలను భాగస్వాములను చేసే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. గోశాలల నిర్మాణం, నిర్వహణ, సంరక్షణకు సంబంధించి పూర్తిస్థాయి బడ్జెట్ అంచనాలతో ప్రణాళికలు రూపొందించాలన్నారు.రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం ఎంకేపల్లిలో ఏర్పాటు చేయనున్న గోశాలకు సంబంధించి పలు డిజైన్లను ఈ సంద్భంగా సీఎం పరిశీలించారు. షెడ్ల నిర్మాణం, ఇతర డిజైన్లలో పలు మార్పులను సూచించారు. మరో నాలుగైదు రోజుల్లోగా తుది మోడల్‌ను ప్రభుత్వం ఖరారు చేయనుంది. ఈ సమీక్షా సమావేశంలో సీఎంఓ అధికారులు శేషాద్రి, శ్రీనివాసరాజు, మాణిక్ రాజ్, అజిత్ రెడ్డి, స్పెషల్ చీఫ్ సెక్రటరీ సవ్యసాచి ఘోష్, హెచ్‌ఎం ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, పశు పోషణ విభాగం డైరెక్టర్ బి.గోపి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

మరోవైపు.. వేములవాడ రాజన్న ఆలయంలో కోడెలు మరణించడం తీవ్ర కలకలం రేపుతోంది. రెండు రోజుల క్రితం దాదాపు ఎనిమిది కోడెలు మృత్యువాత పడగా.. మరో 10 కోడెలు అనారోగ్యంతో బక్కచిక్కిపోయిన ఉన్నట్లు తెలుస్తోంది. రాజన్న భక్తులు మొక్కులు చెల్లించుకునేందుకు స్వామి వారికి కోడెలను అందజేస్తుంటారు. గోశాలలో దాదాపు రెండు వేల వరకు కోడెలు, ఆవులు ఉన్నాయి. కోడెల సంరక్షణ కోసం 11 షెడ్లను ఏర్పాటు చేశారు. అయితే ఈ షెడ్లలో ఉండాల్సిన వాటికంటే ఎక్కువగా కోడెలు ఉన్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా కోడెల సంఖ్యలకు సంబంధించి అధికారులు సరైన సమాధానాలు చెప్పకపోవడం, కోడెలకు ట్యాగ్‌లు లేకపోవడంతో అనేక కోడెలు పక్కదారి పడుతున్నాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఏది ఏమైనా దేవుడికి మొక్కుగా ఇస్తున్న కోడెలు ఇలా అధికారులు నిర్లక్ష్యం కారణంగా మృత్యువాతపడటం పట్ల భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### ఒకేసారి మూడు నెలల

## సన్న బియ్యం పంపిణీ



హైదరాబాద్: ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా పంపిణీ చేసే సన్న బియ్యం ఈసారి మూడు నెలలకు కలిపి ఒకే నెలలో ఇవ్వనున్నారు. ఈ మేరకు సివిల్ సప్లయిస్ విభాగం నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. బాలాపూర్ మండలంలోని షాపులన్నింటికీ బియ్యం సరఫరా కూడా జరిగింది. గతంలో ఏ నెలకానెల బియ్యం పంపిణీ జరిగేది. అయితే ఈ సారి మాత్రం ఒకే నెలలో జూన్, జూలై, ఆగస్టు నెలలకు సంబంధించిన సన్న బియ్యం పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు అధికారులు అన్ని చర్యలు తీసుకుంటున్నారు. జూన్ నెలలోని అన్ని రోజుల్లో రేషన్ షాపులు తెరిచి ఉంచుతారు. ప్రతి రోజు ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు, తిరిగి సాయంత్రం 4గంటల నుంచి రాత్రి 8గంటల వరకు రేషన్ షాపులు పని చేయనున్నాయి. బాలాపూర్ మండలంలోని అన్ని గ్రామాలకు సంబంధించిన రేషన్ బియ్యం షాపులకు వచ్చిందని,బియ్యం అందుబాటులో ఉంచి వినియోగదారులకు ఇబ్బందులు లేకుండా పంపిణీ చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు టేకుల శశిధర్‌రెడ్డి చెప్పారు. వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. తిరిగి సెప్టెంబరులో సన్న బియ్యం పంపిణీ ఉంటుందని ఆయన చెప్పారు.

## మంత్రి ఉత్తమ్ కాళేశ్వరంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు



సిద్దిపేట జిల్లా: కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డితో పాటు కాంగ్రెస్ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉత్తమ్‌కి జ్ఞానం ఉందో లేదో తెలియదని విమర్శించారు. కాళేశ్వరంతో ఒక ఎకరం పారలేదని కాంగ్రెస్ నేతలు అంటున్నారని.. ఈ ప్రాజెక్ట్‌లో భాగమైన రంగనాయక సాగర్ నుంచి ఇక్కడ పొలాలకు నీళ్లు వచ్చింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఇవాళ(శనివారం) సిద్దిపేట రూరల్ మండలం రాఘవపూర్ గ్రామంలోని గంగమ్మ దేవాలయ అమ్మవారి

2లో

## ప్రధాని మోదీపై మంత్రి ఉత్తమ్ ప్రశ్నల వర్షం

ఢిల్లీ: చైనా , పాకిస్థాన్‌తో ముప్పు నేపథ్యంలో భారత్ భద్రతను పటిష్టం చేయాలని తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కోరారు. ఆపరేషన్ సిందూర్‌లో భారత ఎయిర్‌ఫోర్స్ విజయాలపై తాము గర్విస్తున్నామని కొనియాడారు. మన సైనికులు అద్భుతమైన ఆపరేషన్ నిర్వహించారని, ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేశారని ప్రశంసించారు. ఇవాళ(శనివారం) ఢిల్లీ వేదికగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. యుద్ధంలో రాఫెల్ యుద్ధ విమానాలు కూలిపోయాయా.. అనే ప్రశ్నకు భారత విదేశాంగ శాఖ మంత్రి సరైన సమాధానం చెప్పలేదని అన్నారు. ఆపరేషన్‌లో రాఫెల్ యుద్ధ విమానం కూలిపోయిందని సీడీఎస్ అనిల్ చౌహన్ మాత్రం స్పష్టం చేశారని తెలిపారు. భారత ప్రభుత్వం ఇకనైనా దీన్ని నిరాకరించడం మానుకోవాలని.. ఇదే విషయాన్ని ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ మొదటి నుంచి అడుగుతున్నారని గుర్తుచేశారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. కాల్పుల విరమణ గురించి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎలా ట్వీట్ చేశారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రశ్నించారు. ఫైటర్ విమానాలు, ఆయుధాలను అందించడంలో ఆలస్యం అవుతుందని ఎయిర్ చీఫ్ మార్షల్ చెప్పడం ఆందోళన కలిగిస్తోందని అన్నారు. బూమ్‌బర్గ్ ఛానెల్‌లో భారత సీడీఎస్ ఈ విషయాన్ని వెల్లడించారని గుర్తుచేశారు. 42 ఫైటర్ విమానాలు మంజూరైతే... మన వద్ద కేవలం 31 యుద్ధ విమానాలు మాత్రమే ఉన్నాయని చెప్పుకొచ్చారు. తేలికపాటి యుద్ధ విమానాలను సప్లై చేయడంలో హెచ్‌ఏఎల్ ఆలస్యం చేస్తోందని..



అత్యవసరంగా ఈ సమస్యను పరిష్కరించాలని అన్నారు. ఆపరేషన్, ఆర్ అండ్‌డీ విభాగాల్లోకి బెస్ట్ బ్రెయిన్స్ రావడం లేదని.. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం పారదర్శకత పాటించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కోరారు.

## కేసీఆర్‌పై ఈగ వాలినా ఊరుకోం



బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బంజారాహిల్స్‌లో 'తెలంగాణ జాగృతి' కొత్త కార్యాలయాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ' తెలంగాణ జాగృతి ప్రారంభించి 18 ఏళ్లయ్యింది. తెలంగాణ ప్రతి ఉద్యమంలోనూ జాగృతి భాగమైంది. కేసీఆర్, ప్రొ.జయశంకర్ స్ఫూర్తితో జాగృతి ఏర్పాటైంది. ప్రొ.జయశంకర్ చెప్పిన తర్వాతే తెలంగాణ జాగృతి స్థాపించాం. ప్రొ.జయశంకర్ నాకు దిశానిర్దేశం చేశారు. ఇకపై కొత్త కార్యాలయం నుంచే జాగృతి కార్యకలాపాలు జరుగుతాయి' అని అన్నారు.ప్రస్తుత సీఎం కనీసం జై తెలంగాణ కూడా అనరు. రేవంత్ ఇప్పటికైనా జై తెలంగాణ అని నినదించాలి. తెలంగాణ అవతరణ దినోత్సవం నాడు అమరవీరులకు నివాళులర్పించాలి. నివాళులర్పించని వారికి కుర్చీలో కూర్చునే అర్హత లేదు. ఉద్యమకారులపైకి గన్ తీసుకెళ్లిన వాళ్లు.. ప్రస్తుతం రాష్ట్రానికి సీఎం అయ్యారు. తెలంగాణ పథకాలకు తెలంగాణ వారి పేర్లే పెట్టాలి. తెలంగాణ యువ వికాసం అని ఉండాలి.. రాజీవ్ యువవికాసం అని కాదు. వేరే రాష్ట్రం తెలంగాణ నీళ్లు తీసుకెళుతుంటే మాట్లాడలేని పరిస్థితి రేవంత్‌ది. బనకచర్ల ప్రాజెక్ట్‌పై రేవంత్ ఎందుకు

2లో

## మంత్రి సీతక్క విశాల దృక్పథం..



మంత్రి సీతక్క మరోసారి తన గొప్పమనసును చాటుకున్నారు. ఓ మండలానికి ప్రత్యర్థి పార్టీ బీఆర్ఎస్ నాయకుడి పేరు పెట్టించారు. మల్లంపల్లి మండలం పేరును జేడీ మల్లంపల్లిగా మార్పించారు. ములుగు జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ కుసుమ జగదీష్ సేవలను గుర్తించి.. జగదీష్ పేరుతో మండలాన్ని ఏర్పాటు చేస్తామని సీతక్క గతంలో ప్రకటించారు. కుసుమ జగదీష్ బీఆర్ఎస్ పార్టీకి చెందినవారైనా.. సీతక్క తాను ఇచ్చిన మాటను మర్చిపోలేదు.సీతక్క అభ్యర్థనను మేరకు ప్రభుత్వం మల్లంపల్లి మండలాన్ని ఏర్పాటు చేసింది. ఇప్పుడు మల్లంపల్లి మండలం పేరును జేడీ మల్లంపల్లిగా మార్చింది. ఈ మేరకు ప్రభుత్వం జీవోను సైతం విడుదల చేసింది. విశాల దృక్పథంతో మంత్రి సీతక్క.. జగదీష్ పేరుతో మండలాన్ని ఏర్పాటు చేయడంతో జనం సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఆమెపై ప్రశంసల జల్లులు కురిపిస్తున్నారు.

# సంపాదకీయం

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం జరిగి పదకొండు సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా రాష్ట్ర ఆవిర్భావ లక్ష్యం ఏ మేరకు నెరవేరిందన్న మూల్యాంకనం చేయాల్సి ఉంది. రాష్ట్రం కోసం జరిగిన పోరాటం చరిత్రాత్మకమైనది. ఈ పోరాటంలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొన్నారు. దాదాపు అన్ని రాజకీయ పార్టీలు రాష్ట్రాన్ని ఇవ్వాలనే డిమాండ్ చేశాయి. ఆ రకంగా చూసినప్పుడు తెలంగాణ మలిదశ ఉద్యమం విలక్షణమైనది. ఇటీవలి కాలంలో అత్యంత శాంతియుతంగా జరిగి సజావుగా లక్ష్యాన్ని సాధించిన ఉద్యమం ఇదే. శ్రీకాంతాచారి లాంటి యువకులు ఆత్మబలిదానం చేసుకున్నప్పటికీ హింసకు ఏ మాత్రం తావు లేకుండా జరిగిన ఉద్యమం ఇది. ఆధునిక పోరాటాలకు ఇదొక మోడల్. నిజానికి తెలంగాణ చరిత్ర పోరాటాలమయం. 1945లో సాయుధ పోరాటాన్ని జరపాల్సిన పరిస్థితుల్ని ఎదుర్కొన్నది తెలంగాణ. 1947లో భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పుడు కూడా ఇక్కడ భావనాత్మక సంఘర్షణ తొణికిసలాడింది. 1948 సెప్టెంబర్ 17 విలీనం%–% ఇక్కడి ప్రజలకు ఒక గుర్తుంచుకోవలసిన రోజు. 1952 దాకా దాదాపు మిలిటరీ పరిపాలనే కొనసాగింది. ఇంకొక ప్రధాన ఘట్టం 1956లో ఆంధ్రప్రదేశ్ ఆవిర్భావం. తదనంతరం 1957లో ముల్కీ ఉద్యమం కూడా విద్యావంతులను పట్టి కుదిపేసింది. దీని వైఫల్యసాక్ష్యంగా 1969లో 'జై తెలంగాణ' ఈ ప్రాంతాన్ని అట్టుడికేటట్టు చేసింది. 2000 సంవత్సరం నుంచి మొదలైన మలిదశ ఉద్యమం ఈ పోరాటాల వేలిమిని స్వీకరించిందన్నట్టుగా అత్యంత శాంతియుతంగా నడిచి, ఖచ్చితమైన లక్ష్యాన్ని చేరుకొని ఒక రాష్ట్రంగా తెలంగాణ ఏర్పడింది. అయితే తెలంగాణ ఎందుకు ఏర్పడిందో ఆ లక్ష్యసాధన తొవ్వలోనే నడుస్తున్నదా అని ప్రశ్నించుకోవలసిన అవసరం ఉంది. తెలంగాణ రాష్ట్రం వచ్చాక తెలంగాణ భాషకు న్యూనత లేకుండా పోయింది, గౌరవం పెరిగింది. ఏ సినిమాలలో తెలంగాణ భాష చిన్నతనానికి గురైందో, అదే తెలుగు సినిమాలలో తెలంగాణ భాషను హీరోలు కూడా మాట్లాడడం మొదలైంది. తెలంగాణ భాష ఉన్న సినిమాలే హిట్ అవ్వడం కూడా ఎవరూ కాదనలేని సత్యం. తెలంగాణలో ప్రపంచ తెలుగు మహాసభలు ఇక్కడి సాహిత్య వాతావరణాన్ని ఉద్దీపింపజేశాయి. భౌతికపరమైన అభివృద్ధిని కూడా గమనించవలసి ఉంది. హైదరాబాదు, దాని పరిసరాలలో రోడ్లు విస్తరించబడ్డాయి. ఫ్లైఓవర్లు నిర్మించబడ్డాయి. అండర్ పాస్‌లు కొత్తగా తొవ్వబడ్డాయి. ఇరవైనాలుగు గంటలు విద్యుత్ సరఫరా నిరాఘాటంగా జరిగింది. ఇవి కాకుండా ప్రధానంగా తెలంగాణ ఉద్యమం ముందుకు తీసుకు వచ్చిన ఒక నినాదం నీళ్లు, నిధులు, నియామకాలు. ఈ మూడు రంగాలలో ఆశించిన మేరకు అభివృద్ధి జరిగిందా అనే ప్రశ్నకు ఏకవాక్య సమాధానం లేదు. మిషన్ కాకతీయ లాంటి పథకాల ద్వారా చెరువులను కాలువ నీటితో నింపడం, వర్షపు నీటిని ఒడిసి పట్టుకోవడం జరిగింది. మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి మంచినీటి సరఫరా చేయాలనే ప్రయత్నం కొంతమేరకు సఫలీకృతమైంది. ఈ చిన్న విజయాలను అపహాస్యం చేసే విధంగా కాళేశ్వరం ప్రాజెక్టు వైఫల్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తున్నది. ఇక నిధుల విషయానికి వస్తే రాష్ట్రంలోని ఆర్థిక వనరులన్నీ మన రాష్ట్రానికే వాడుకునే సౌకర్యం ఒకటి ఉందని సంతోషపడవచ్చు. కానీ కేవలం రూ.75 వేల కోట్ల అప్పుతో ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రం, ఈ రోజు ఆరు లక్షల 70 వేల కోట్లకి చేరుకుందని తలుచుకున్న ప్రతి విద్యావంతుడు ప్రభుత్వాన్ని తప్పు పట్టాల్సిన పరిస్థితి వచ్చింది. ఆర్థిక అస్తవ్యస్తతను తప్పించుకోవడానికి ఉద్యోగుల విరమణ వయసును 58 నుంచి 61కి పెంచడం ఎవరూ కాదనలేని వాస్తవం. ఇక మూడవ ప్రధాన నినాదం నియామకాలు. సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ, వెనుకబడిన తరగతుల, మైనారిటీల గురుకులాలు ఏర్పాటు చేసి ప్రత్యామ్నాయ విద్యను అందించే లక్ష్యంలో భాగంగా ఉపాధ్యాయులను, లెక్చరర్లను కొంతమందిని నియమించారు. నీటిపారుదల శాఖకు కొంతమంది సహాయ ఇంజనీర్లను కూడా నియమించారు. రెవెన్యూ శాఖను గ్రామస్థాయిలో తొలగించడంలో భాగంగా వ్యవసాయ శాఖకు వ్యవసాయ అధికారులను, వ్యవసాయ విస్తరణ అధికారులను కొంతమందిని నియమించారు. కానీ గ్రూపు వన్, టు, త్రీ నియామకాలు ఏవీ చేపట్టకపోవడం నిరుద్యోగ యువతకు అశనిపాతంగా మారింది. ఇప్పుడిప్పుడే గ్రూప్ వన్, టు, ఉద్యోగాలు నియమించే ప్రక్రియలో పురోగతి కనిపిస్తున్నది. ఏ స్థాయిలో ఉద్యమ ఆకాంక్షలు ఉండేవో ఆ స్థాయిలో అభివృద్ధి జరిగింది అని మాత్రం చెప్పలేం. లాభ నష్టాలతోపాటు ప్రత్యేకంగా చెప్పవలసిన ఇబ్బందికరమైన పరిస్థితులు కూడా రాష్ట్ర ఆవిర్భావానంతరమే సృష్టించబడ్డాయి.

# మంత్రి ఉత్తమ్ కాళేశ్వరంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు

వార్షికోత్సవంలో హరీష్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మీడియాతో మాట్లాడారు. ఈ ప్రాజెక్ట్‌తో ఎలాంటి ఉపయోగం లేదని ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారని... మరి రాఘవాపూర్ చెరువులో నీళ్లు ఎక్కడివని నిలదీశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ గురించి అన్ని విషయాలు ప్రజలకు తెలుసునని వెల్లడించారు. ఈ ప్రాజెక్ట్‌తో ఉపయోగం లేదని అన్నోళ్లకి ఈ ఏడాది పండిన పంట తెలియదా అని ప్రశ్నల వర్షం కురిపించారు. కాళేశ్వరం జలాలతో చెరువులు మత్తళ్లు పారుతున్నాయని తెలిపారు. గతంలో అన్నదాతలు ఒకరిని చూసి మరొకరు మిత్తికి పైసలు తెచ్చి పంటలు సాగు చేసేవారని చెప్పుకొచ్చారు. రేవంత్ ప్రభుత్వ తప్పిదాలతో రైతులు ఏడాదంతా ఇబ్బంది పడుతున్నారని హరీష్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు.మిషన్ కాకతీయతో చెరువులు బాగు చేసుకుని, కాళేశ్వరం ప్రాజెక్టుతో అనుసంధానం చేసుకున్నాం. కాలమైనా, కాకపోయినా కాళేశ్వరం నీళ్లతో రెండు పంటలు పండించుకుంటున్నాం. కొంతమంది మూరు?లు హైదరాబాద్‌లో కూర్చుని ఏం తెలియకుండా మాట్లాడుతున్నారు. మాజీ సీఎం కేసీఆర్ బతుకుదెరువు చూపించారు. రేవంత్ ప్రభుత్వం బతుకుదెరువును ఆగం చేసింది. ఈ రోజు కేసీఆర్ లేని లోటు ప్రజలు గమనిస్తున్నారు. రాబోయే కాలంలో బీఆర్ఎస్ రావాలని, మళ్లీ కేసీఆర్ సీఎం కావాలని ప్రజలు కోరుకుంటున్నారు. రేవంత్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర అవుతుంది. ఈ కాంగ్రెస్ ప్రభుత్వంతో ప్రజలకు ఏమైనా ప్రయోజనం ఉందా అని హరీష్‌రావు ప్రశ్నించారు.

# కేసీఆర్‌పై ఈగ వాలినా ఊరుకోం

మాట్లాడటం లేదు. గోదావరి నీళ్లు శాశ్వతంగా దూరం కాబోతున్నాయి. ఏపీ ప్రయోజనాల కోసమే రేవంత్ పనిచేస్తున్నారు"ప్రత్యేక రాష్ట్రం తెచ్చిన కేసీఆర్‌కు నోటీసులిస్తారా. కేసీఆర్‌కు నోటీసులివ్వడమంటే తెలంగాణకు ఇచ్చినట్టే. తెలంగాణను కోటి ఎకరాల మాగాణం చేసినందుకు.. కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చారా. అసలు అది కాళేశ్వరం కమిషనా.. కాంగ్రెస్ కమిషనా. కేసీఆర్ పిడికిలి బిగిస్తేనే తెలంగాణ వచ్చింది. కేసీఆర్‌కు నోటీసులు ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ.. జూన్ 4న ఇందిరాపార్క్ దగ్గర మహాధర్నా చేపడుతున్నాం. కేసీఆర్‌కు ఒక కన్ను బీఆర్ఎస్ అయితే.. మరో కన్ను తెలంగాణ జాగృతి. కేసీఆర్‌పై ఈగ వాలినా ఊరుకోం. గోదావరి జలాల్లో వాటా కాపాడకపోతే.. తెలంగాణ జాగృతి ఉద్యమిస్తుంది' అని అన్నారు.

# రామచంద్రపురం నుంచి గుమ్మడ వెళ్లి రోడ్డు మార్గం వేయించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అన్నపర్తి జ్ఞాన సుందర్



**నాగారం నమస్తే హైదరాబాద్: (మే 31)** మద్దిరాల మండల పరిధిలోని రామచంద్రపురం గ్రామం నుండి గుమ్మడివెల్లికి వెళ్లే చెరువు కట్ట పైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనపర్తి జ్ఞాన సుందర్ మట్టి పోపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ మార్గం ద్వారా నిత్యం అనేకమంది ప్రజలు రైతులు రాకపోకలు సాగిస్తారని దారి మొత్తం గుంతలమయమయి అధ్వానంగా తయారవడంతో రైతులు నడవడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అందు నిమిత్తం తన సొంత ఖర్చులతో మట్టి పోసి చదును చేయించడం జరిగిందని తెలిపారు. వారి వెంట మల్లెపాక రవికుమార్, తదితరులు ఉన్నారు.

# కల్యాణలక్ష్మి మొత్తం పెంచాలి

పెళ్లిళ్ల ఖర్చులు పెరిగినందున కల్యాణలక్ష్మి, షాదీముబారక్ ఆర్థిక సహాయాన్ని పెంచాలని సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. శనివారం మోత్కూరు మండల పరిషత్ కార్యాలయంలో 87 మంది కల్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు రూ.87,10,092 విలువైన చెక్కులను ఆయన పంపిణీచేసి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదింటి ఆడబిడ్డల కుటుంబాల్లో వెలుగులు నింపాలన్న లక్ష్యంతో పని చేస్తుందన్నారు. బునాదిగాని కాల్వ నిర్మాణానికి రూ.267కోట్లు మంజూరయ్యాయని, కాల్వ తవ్వకం కోసం భూ సేకరణ జరుగుతుందని, సర్వే, భూసేకరణ పూర్తికాగానే పనులు ప్రారంభమవుతాయన్నారు. బునాదిగా ని కాల్వకు బస్వాపురం రిజర్వాయర్ ద్వారా గోదావరి జలా లు కూడా వ చ్చే అవకాశముందన్నారు. తేలికపాటి వర్షాలకు విత్తనాలు విత్తి రైతు లు నష్టపోవద్దని,విత్తనాలకు తేమ సరిపోతుందనుకుంటేనే విత్తనాలు వే యాలన్నారు.

# తెలంగాణ రజతోత్సవ వేడుకలకు తరలి వెళ్లిన కూకట్పల్లి జర్నలిస్టులు



**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి) :** తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం రజతోత్సవ వేడుకలను పురస్కరించుకొని నగరంలోని జలవిహార్ లో నిర్వహించిన కార్యక్రమానికి కూకట్ పల్లి జోన్ నుంచి జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నిమ్మల శ్రీనివాస్ , ప్రధాన కార్యదర్శి కోహీర్ నాగరాజ్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్కే దయాసాగర్ ల ఆధ్వర్యంలో కూకట్ పల్లి చిత్తరమ్మ ఆలయం నుంచి బస్సులో జలవిహార్ కుచేరుకున్నారు. "తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టులు "నినాదంతో గత 25 సంవత్సరాల క్రితం ఆవిర్భవించిన తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం స్వరాష్ట్ర సాధన ఆకాంక్షను నెరవేర్చడానికి సబ్బండ వర్గాలను, సకల జనులను, రాజకీయ పార్టీలను ప్రజాసంఘాలను ఏకతాటి పైకి తీసుకొచ్చిన ఘనత తెలంగాణ జర్నలిస్ట్ ఫోరంకే దక్కుతుందని కష్ట ప్రెసిడెంట్ నిమ్మల శ్రీనివాస్ , ఆర్కె దయాసాగర్ పేర్కొన్నారు. అక్షరాలను ఆయుదంగా మలిచి నాటి నుంచి తెలంగాణ కోసం పరితపించిన తెలంగాణ కలం యోధుడు అల్లం నారాయణ నేతృత్వంలో పురుడు పోసుకున్న తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం తెలంగాణ మనుగడ సాగించినంత కాలం తెలంగాణ మలిదశ ఉద్యమానికి తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం చేసిన తెలంగాణ అక్షర కలం కవాతు,అక్షర పోరు సువర్ణ అక్షరాలతో లిఖించబడి ఉంటుందని అన్నారు. ఇదే స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పాలకులపై ఒత్తిడి పెంచి పరిష్కరించేందుకు తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం నాటి ఉద్యమ తరహాలో పోరాడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహేందర్ నాయక్, శ్రావణ్ కుమార్, ఆర్. కె. పటేల్, సదా మహేష్, భాస్కర్ చారి, కైలాష్, తెల్ల హరికృష్ణ, రహిమాన్, హరికుమార్, బలరాం, రాజు యాదవ్, షబ్బీర్, నరేష్ సిటీ టైమ్స్, నాగమణి, ప్రవీణ్, శ్రీనివాస్ రెడ్డి, నాగరాజు, మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

# టీజేఎఫ్ రజతోత్సవ వేడుకలకు తరలివెళ్లిన శేరిలింగంపల్లి జర్నలిస్టులు



**నమస్తే హైదరాబాద్ (శేరిలింగంపల్లి న్యూస్)** హైదరాబాదులోని జలవిహార్ లో ఏర్పాటు చేసిన తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం (టీజేఎఫ్) 25 వసంతాల సంబురాల కార్యక్రమానికి శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. చందానగర్ పీజేఆర్ స్టేడియంలో పోస్టర్ ను విడుదల చేసి అనంతరం వాహనాల్లో బయలుదేరారు.

ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే రాష్ట్ర నాయకులు పైళ్ల విఠల్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సాగర్, ఉపాధ్యక్షులు గంట్ల రాజిరెడ్డి, శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఉప్పరి రమేష్ సాగర్ మాట్లాడుతూ 2001లో ఏర్పడ్డ తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం (టీజేఎఫ్) తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిందని కొనియాడారు. తెలంగాణ కోసం కొట్లాడి రక్తం చిందించిన విషయాన్ని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం కోసం పలువురు జర్నలిస్టులు ఆత్మ బలిదానాలు చేశారని పేర్కొన్నారు. అప్పటి ప్రభుత్వ దమనకాండపై తమ కళాలతో ఎండగట్టారని తెలిపారు. జర్నలిస్టులపై ఉక్కుపాదం మోపిన పాలకులపై తిరుగుబాటు చేశారని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఏర్పడిన తెలంగాణ జర్నలిస్టుల ఫోరం 25 వసంతాల సంబురాలు జరుపుకోవడం గర్వంగా ఉందని అన్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమం నుంచి నేటి వరకు తెలంగాణ కోసం పోరాడుతున్న టీజేఎఫ్ ప్రస్థానం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ సలహాదారు పులి అమృత్ గౌడ్, సీనియర్ జర్నలిస్టులు కె.శ్రీనివాస్ గౌడ్, అశోక్ యాదవ్, టెంజు సలహాదారు జి.రవీందర్ రెడ్డి, ప్రెస్ క్లబ్ మాజీ ప్రధాన కార్యదర్శి పుట్ట వినయ్ కుమార్ గౌడ్, టెంజు శేరిలింగంపల్లి ప్రధాన కార్యదర్శి కె.కిషోర్, కోశాధికారి, దయాసాగర్ శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్, టెంజు కార్యవర్గ సభ్యులు, జర్నలిస్టు, నగేష్ సాగర్, నరసింహమూర్తి , మౌనిష్ గౌడ్ నాయకులు, సీనియర్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

# జూన్ 3వ తారీఖు నుండి భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించబడును -తహసిల్దార్ ఎం.హరికిషోర్ శర్మ




**నాగారం నమస్తే హైదరాబాద్: (మే 31)** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు భూభారతి పథకం -2025 ద్వారా ప్రజలకు రెవెన్యూ సేవలను సమర్ధవంతంగా మరియు పారదర్శకంగా అందించేందుకు భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించ బడునని తహసిల్దార్ ఎం. హరికిషోర్ శర్మ అన్నారు. శనివారం ఒక ప్రకటనలో వారు మాట్లాడుతూ నాగారం మండలంలో అన్ని రెవెన్యూ గ్రామాలలో తేదీ: 03-06- 2025 మంగళవారం నుండి 16-06- 2025 సోమవారం వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించబడునని తెలిపారు.జూన్ 3వతారీఖున మామిడిపల్లి, హరిచంద్ర తండా, దర్గా తండ, జూన్ 4న లక్ష్మాపురం మేగ్య తండ, హేమ్లతండ శాంతినగర్, జూన్ 5న పసునూరు, మందడివారి గూడెం, జూన్ 6న చెన్నాపురం, జూన్ 9న ఫణిగిరి, లక్ష్మణ్ తండ, జూన్ 10న పస్తాల, జూన్ 11న ఢీ.కొత్తపల్లి, భీమ్లా తండా, దౌడతండా,చంద్రారెడ్డి నగర్, జూన్ 12 నాగారం, నాగారం లంబాడి తండా,పిచ్చిరెడ్డి తండా, జూన్ 13న ఈటూరు, ప్రగతి నగర్ కొమ్మరిగూడెం, లింగాలగడ్డ, జూన్ 16న వర్ధమానుకోట,పేరబోయిన గూడెం,కంచు గట్లగూడెం, మాసిరెడ్డిపల్లి,మంగళపల్లి గూడెం, నాగారం బంగ్లా,విజయనగర్ కాలనీ,మాణిక్య తండా, నరసింహులగూడెం, దుబ్బ తండ, సర్వేన్ తండ గ్రామాలలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించబడునని, రైతులు గ్రామ సభలు నిర్వహించు స్థలాన్ని తెలుసుకొని సంబంధిత పత్రాలు మరియు ఆధారాలతో కలిసి పాల్గొని ఈకార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు.

# అన్నోజిగూడలో కంఠ మహేశ్వర స్వామి 3వ వార్షికోత్సవం

## స్వామి నీ దర్శించుకున్న మల్లారెడ్డి, వజ్రేష్ యాదవ్, వేముల మహేష్ గౌడ్, కొండల్ రెడ్డి



**ఘట్కేసర్ మే 31 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, పోచారం మున్సిపాలిటీ లోని అన్నోజిగూడ లో శ్రీ కంఠ మహేశ్వర స్వామి 3వ వార్షికోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేడ్చల్ నియోజకవర్గం ఎమ్మెల్యే చామకుర మల్లారెడ్డి, టీపీసీసీ ఉప అధ్యక్షులు తోటకూర వజ్రెష్ యాదవ్, పోచారం మునిసిపల్ మాజీచైర్మన్ కొండల్ రెడ్డి, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్, మాజీ



కౌన్సిలర్ నల్ల బెల్లి శేఖర్, సింగి రెడ్డి సాయి రెడ్డి, నరసింహ, పోచారం మునిసిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు సింగి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఘట్కేసర్ మునిసిపల్ బి ఆర్ ఎస్ అధ్యక్షులు బండారి శ్రీనివాస్ గౌడ్, కోర్రముల మాజీ సర్పంచ్ వెంకటేష్ గౌడ్, సింగి రెడ్డి శ్రీకాంత్ రెడ్డి, బి ఆర్ ఎస్ నాయకులు రాజేశ్వర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ 3వ వార్షికోత్సవాన్ని కమిటీ సభ్యులు చేతుల మీదుగా జరగడం ఎంతో ఆనందాన్నిచ్చిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కాంగ్రెస్ నాయకులు ఆలయ కమిటీ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు – కానుల దానయ్య గౌడ్, పోలోగోని వెంకటస్వామి, అలువల దర్శన్, బాలగోని శంకర్ గౌడ్, యంజాల శంకర్ గౌడ్, బాలగోని సదానందం గౌడ్, బాలగోని చిన్న వెంకటేష్ గౌడ్, బాలగోని శ్రీనివాస్ గౌడ్, యంజాల భాస్కర్ గౌడ్, బాలగోని విజయ గౌడ్, మొగుళ్ళ కృష్ణ గౌడ్, పార్టీలకు అతీతంగా కార్యకర్తలు, మనోజ్ కూడా ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అంతర్జాతీయ పొగాకు వ్యతిరేక దినోత్సవం నిర్వహించిన మెడికల్ ఆఫీసర్ రవితేజ




**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్):** దేవరుప్పుల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల మెడికల్ ఆఫీసర్ రవితేజ ఆధ్వర్యంలో అంతర్జాతీయ పొగాకు వ్యతిరేక దినోత్సవం శనివారం భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పొగాకు వల్ల కలిగే ప్రమాదాలు గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి చోట భాగ స్వాములు ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని జరుపుకుంటారు. పొగాకు వాడకంతో సంబంధం ఉన్న ఆరోగ్య ప్రమాదలను హైలెట్ చేస్తారు. మరియు పాకు వినియోగాన్ని తగ్గించడానికి సమర్థవంతంగా విధానాలు కోసం వాదిస్తారు ఆరోగ్య ప్రమాదాలు మందు తాగడం సిగేటు గుట్కాలు తినడం వల్ల ఆరోగ్యానికి ప్రమాదకరమని తెలిపారు. బీడీలు గుట్కా కైని మొదలైన వన్ని పొగాకు ఉత్పత్తులే వదలేని అలవాటుగా మారి మానవులను వ్యసనపరులను చేస్తుంది. ధూమపానం ప్రభావం ఊపిరితులపై నేరుగా పడుతుంది. అంతేకాక గుండె సంబంధిత జబ్బులు సంతానలేమీ సమస్యలు వివిధ క్యాన్సర్లకు ఇదే మూలం ఈ దృశ్య భవాల ప్రజలను చైతన్య పరచడం జరిగిందని తెలిపారు, ఈ కార్యక్రమంలో,డాక్టర్ మనోజ్ కుమార్ , వసంత,ఆశవర్కర్లు ఏఎన్ఎంలో తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# టీజేఎఫ్ 25 వ వసంతాల సంబరాల్లో పాల్గొన్న మేడిపల్లి ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ సభ్యులు..







**మేడ్చల్ జిల్లా, మేడిపల్లి మే 31 (నమస్తే హైదరాబాద్) :** తెలంగాణ జర్నలిస్టు ఫోరం టీజేఎఫ్ 25 వసంతాల సంబరం రజతోత్సవాల భాగంగా జలవిహార్ లోని సురవరం ప్రతాపరెడ్డి ఆడిటోరియం లో శనివారం నాడు మాజీ ప్రెస్ అకాడమి చైర్మన్ అల్లం నారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సభలో అరుణోదయ కళాకారీని ప్రజా ఉద్యమాల పోరాటాల వీర వనిత విమలక్క తెలంగాణ ధూంధాం పాటలతో అందరినీ ఉత్తేజపరిచింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్రం నలుమూలాల నుంచి పెద్ద ఎత్తున జర్నలిస్టులు పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యూ జె హెచ్143 సంఘం మేడ్చల్ జిల్లా ఇన్చార్జ్ బొమ్మ అమరేందర్, మేడిపల్లి మండల ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గోడిశాల సోమన్న, కార్యవర్గ సభ్యులు రాజపేట నవీన్ చారి, శ్రీధర్, మల్లేష్ పాల్గొన్నారు.

# ఏపీ ప్రజలకు తీపికబురు.. ఆ రెండు పథకాలకు డేట్ ఫిక్స్..



ఆంధ్రప్రదేశ్ ప్రజలకు శుభవార్త. త్వరలోనే ఆ రెండు పథకాలను ప్రారంభించబోతున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు జూన్ నెల నుంచి తల్లికి వందనం పథకం అమలులోకి వస్తుందని ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు. అలాగే మహిళలకు ఉచిత బస్సు పథకం ఆగస్టు 15 నాటికి ప్రారంభం కానున్నట్లు చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న హోం మంత్రి ఒక పేదవారి ఇంట్లో వంట చేసి, ఆ కుటుంబసభ్యులతో సరదా గడిపారు మంత్రి అనిత.రాష్ట్రవ్యాప్తంగా పెన్షన్ల పంపిణీ వేడుకగా జరిగింది. ప్రతి నియోజకవర్గంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, టీడీపీ నియోజకవర్గ ఇంచార్జ్‌లు ఒకరోజు ముందే పెన్షన్లు పంపిణీ చేశారు. అయితే ఆ నియోజకవర్గంలో మాత్రం.. రాష్ట్ర హోంమంత్రి లబ్ధిదారుల ఇంటికి వెళ్లారు. ఆప్యాయంగా పలకరించారు.. కిచెన్ లోకి వెళ్లి స్వయంగా టీ కాచారు. ఆ ఛాయ్ ని వడపోసి టీ కప్పుల్లో వేసి కుటుంబ సభ్యులందరికీ అందించారు. ఆ తర్వాత పెన్షన్ అందించి వారితో కాసేపు ముచ్చటించారు. ఒక మంత్రి నేరుగా తమ ఇంటికి రావడం.. కుటుంబ సభ్యుల్లో ఒకరిగా కలిసిపోవడం.. ఆప్యాయంగా పలకరించి టీ పెట్టి ఇవ్వడమే కాదు పెన్షన్ కూడా అందించడంతో ఆ కుటుంబం ఆనందానికి అవధులు లేకుండా పోయాయి.వివరాల్లోకి వెళితే.. అనకాపల్లి జిల్లా పాయకరావుపేట నియోజకవర్గంలోని నక్కపల్లి మండలం ఉద్దండపురం గ్రామంలో హోంమంత్రి వంగలపూడి అనిత పర్యటించారు. గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## వైభవంగా నారసింహుడి కల్యాణం




**నమస్తే హైదరాబాద్ :** మండలంలోని కాలనీ లక్ష్మీనరసింహస్వామి క ల్యాణోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చ కులు ఉదయమే ఆలయంలో స్వామి వారి మూలవిరాట్కు ప్రత్యేక అభిషేకా లు, అలంకరణలు, పూజలు చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో శ్రీ దేవి, భూదేవి సమేత స్వామివారి ఉత్స వ విగ్రహాలను పట్టువస్త్రాలతో అలం కరించి వేద మంత్రోచ్చారణల నడు మ కల్యాణాన్ని వైభవంగా జరిపారు. భక్తులు పెద్దఎత్తున.పాల్గొన్నారు.

## అమరావతి మండలం లో నామినేటెడ్ పదవుల్లో ఎడ్లూరి నరసింహారావు అలియాస్ (దానియేలు) కి తెలుగుదేశం పార్టీ ప్రాధాన్యత కల్పించాలి

**నమస్తే హైదరాబాద్ :** గత 35 సంవత్సరాల నుండి ఎడ్లూరి కుటుంబం తెలుగుదేశం జెండాను అమరావతి మండలంలో మోస్తుంది గత వైసీపీ ప్రభుత్వంలో ధరణికోట గ్రామ సర్పంచిగా దానియేలు భార్య సముద్రవేణి తెదేపా తరుపున పోటీ చేసి 30 లక్షల ఖర్చు పెట్టి స్వల్ప తేడాతో ఓటమి చవిచూశారు దానియేలు తాతల కాలం నాటి నుండి నియోజకవర్గ వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ ఏ అభ్యర్థిని నియోజకవర్గానికి ఎమ్మెల్యే అభ్యర్థిగా నియమిస్తుందో వారి గెలుపుకు నియోజకవర్గంలో ఎస్సీ వర్గాలలో కృషి చేశారు ప్రస్తుత ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ గెలుపులో అమరావతి మండలంలో దానియేలు కీలకపాత్ర పోషించారు మండల పార్టీ వర్గాల తెదేపా నాయకులు అందరితో కలిసి ఎమ్మెల్యే గెలుపు కు కృషి చేశారు ఎమ్మెల్యేగా భాష్యం ప్రవీణ్ ఎన్నికల్లో గెలిచినాక అమరావతి మండలంలో





ఏదో ఒక మంచి పదవి ఇస్తానని దానియేలు కి ప్రామిస్ చేశారు ఈ నేపథ్యంలో రాష్ట్రంలో నామినేటెడ్ పదవులు గురించి చర్చలు జరుగుతున్న సందర్భంలో డానియల్ కి ఎమ్మెల్యే మంచి పదవి ఇవ్వాలని అమరావతి మండల వ్యాప్తంగా ఎస్సీ వర్గాలు తెదేపా పార్టీ శ్రేణులు ప్రజల సైతం అంటున్నారు చంద్రబాబు గారు జైల్లో ఉన్న కాలంలో దానియేలు పార్టీ కోసం ఎంతో శ్రమించారు దానియేలు కొడుకు సురేష్ బాబు చంద్రబాబును కలిసి తన అభిమానాన్ని చాటుకున్నారు చంద్రబాబుతో ఫ్యామిలీ అంతా ఫోటోలు దిగి పార్టీ పట్ల చంద్రబాబు పట్ల అభిమానం చాటుకున్నారు దానియేలు కి అమరావతి మండలంలో ప్రాధాన్యత కల్పించాలని పార్టీ శ్రేణులు అంటున్నాయి

## వైభవంగా నారసింహుడి కల్యాణం



**నమస్తే హైదరాబాద్ :** మండలంలోని కొత్తపేటలో వెలసిన నవ అహోబిల లక్ష్మీనరసింహస్వామి క ల్యాణోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చ కులు ఉదయమే ఆలయంలో స్వామి వారి మూలవిరాట్కు ప్రత్యేక అభిషేకా లు, అలంకరణలు, పూజలు చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో శ్రీ దేవి, భూదేవి సమేత స్వామివారి ఉత్స వ విగ్రహాలను పట్టువస్త్రాలతో అలం కరించి వేద మంత్రోచ్చారణల నడు మ కల్యాణాన్ని వైభవంగా జరిపారు. భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు. తర్వాత సాయత్రం ఉ త్సవ మూర్తులను పల్లకిలో గ్రామ పురవీధుల గుం డా ఊరేగించారు. ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రత్యేక అలంకరణలో స్వామివారి మూలవిరాట్

## పండగ వాతావరణం లో రేషన్ పంపిణీ చేయాలి పెదకూరపాడు మండల తాసిల్దార్ ధనలక్ష్మి



**నమస్తే హైదరాబాద్ :** రాష్ట్రప్రభుత్వ ఆదేశాలతో జూన్ 1 నుంచి గతంలో మాదిరిగానే రేషన్ డీలర్ల వద్దనే నిత్యావసర సరుకుల వంపిణీకి శ్రీకారం చుడుతున్నట్లు పెదకూరపాడు మండల తాసిల్దార్ ధనలక్ష్మి చెప్పారు 1వ తేదీన ఆయా గ్రామాల్లోని ప్రజాప్రతి నిధులను ఆహ్వానించి పండగ వాతావరణంలో రేషన్ పంపిణీ చేయాలని ఆమె అన్నారుఉదయం 8 గంటల నుంచి 12 గంటల వరకు సాయంత్రం 4 గం. టల నుంచి 8 గంటల వరకు దుకాణాలు తెరిచి ఉంచాలన్నారు. డీలర్లు విధిగా సమయ పాలన పాటించాలని నోటీస్ బోర్డులో ఎప్పటికప్పుడు స్టాక్ పాయింట్ వివరాలను పొందుపరచాలని తెలిపారు

## రక్షించే వారే శిక్షిస్తుంటే సామాన్య ప్రజలు తమ గోడు ఎవరికి చెప్పుకోవాలి?

### ఆంధ్రప్రదేశ్ మైనార్టీ వెల్ఫేర్ ఫెడరేషన్ బాపట్ల జిల్లా అధ్యక్షుడు



**నమస్తే హైదరాబాద్ :** వేటపాలెం: ఆంధ్రప్రదేశ్ మైనార్టీ వెల్ఫేర్ ఫెడరేషన్ కొత్త జిల్లా అధ్యక్షుడు మహబూబ్ సుభాని శనివారం మాట్లాడుతూ రక్షించేవారు శిక్షిస్తుంటే సామాన్య ప్రజలు తమ గౌడ్ ఎవరికి చెప్పుకోవాలి అన్నారు. తెనాలి లో నడి రోడ్డు పై పోలీస్లు దళిత మరియు మైనారిటీ యువకులను కొట్టటాన్ని అలహాది వెల్ఫేర్ హ్యూమన్ రైట్స్ ఫెడరేషన్ ఖండిస్తుంది. పోలీస్ వారే శిక్షలు వేయాలంటే , ఇంకా న్యాయస్థానాలు ఎందుకు పోలీస్ వారికీ న్యాయ వ్యవస్థ మీద న్యాయస్థానం మీద నమ్మకం లేదా మీకు శిక్షించే హక్కు ఎవరు ఇచ్చారు ఇది పూర్తిగా మానవ హక్కుల ఉ ల్ల%శీ%ఘన కదా చట్టాన్ని అమలు చేయాల్సినవారే చట్టాన్ని ఉల్లాంఘించటం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు జరిగిన సంఘటన న తరువాత ప్రజలు పోలీస్ వారి వద్ద వెళ్లి ఏమైనా చెప్పలాంటే భయపడాల్సిన పరిస్థితి ఏర్పడింది తప్పు చేసినవారిని కేసు ఫైల్ చేసి న్యాస్థానం ముందు హాజరు పరచాలి అంతే కానీ వారే శిక్షిస్తామంటే కుదరదు కదా చట్టం ఒప్పుకోదు కదా దీనిని మానవ హక్కుల కమిషన్ వారు సుమోటో గా తీసుకొని దీని పై విచారణ జరిపి ఇలా రోడ్డు పై వారిని శిక్షించి ప్రజలను భయ బ్రాంతులకు గురించేసిన వారి పై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాము

అలాగే అంధ్రప్రదేశ్ రాష్ట హోమ్ మంత్రి కి మరియు ఆంధ్రప్రదేశ్ డి జి పి ని కోరుతున్నాము...


## అత్యంత వైభవముగా శ్రీలక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వామివారి కళ్యాణం.....

**నమస్తే హైదరాబాద్ :** వేటపాలెం: శనివారం వేటపాలెం మండల పరిధిలోని రామన్నపేట పంచాయితీ రామన్నపేట గ్రామంలో శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వామి వారి కళ్యాణం ఉదయం 8 గంటలకు ఆలయ ప్రాంగణంలో అత్యంత వైభవంగా జరిగినది.

ముందుగా అమ్మవారి పుట్టింటి వారైనా బులసల ఆచార సాంప్రదాయములతో కూడిన పట్టు వస్త్రములు పసుపు కుంకుమలు బహుకరించడం జరిగినది. ఈ కళ్యాణంలో పాల్గొన్న దంపతులు గుంటూరు విష్ణుకుమార్ శివపార్వతి ప్రత్యేక పూజా కార్యక్రమం జరిపి కళ్యాణము చేయడం జరిగినది. కళ్యాణ అనంతరం సుమారు 1600 మందికి అన్న సంతర్పణ కార్యక్రమం కమిటీచే దాతల సహాయ సహకారాలతో ఏర్పాటు చేయడం జరిగింది.

అదేవిధంగా సాయంత్రం 6 గంటలకు రామన్నపేట పరిసర ప్రాంతాల్లో అమ్మవారి స్వామివారి ఉత్సవ విగ్రహాలతో గ్రామ ఊరేగింపు మరియు మరియు మహిళలచే కోలాట కార్యక్రమము జరిగినది.

ఈ కార్యక్రమంలో పుట్టింటి వారైనా బులసల రామలింగం, లక్ష్మీప్రసాదరావు, వేటపాలెం జడ్పిటిసి బండ్ల తిరుమల దేవి బండ్ల బాబు, బండ్ల శ్రీనివాసరావు,యారాసు అరుణ్ బాబు, నాసిక జగన్ చల్లా విజయ్ గుత్తి బాలసుబ్రమణ్యం , మహిళా మండలి అధ్యక్షులు గుమ్మడి సుశీల మాజీ ఎంపీటీసీ పిచ్చుక సునీత సబ్జా రాజ్యలక్ష్మి పిచ్చుక వెంకటేశ్వరరావు బండ్ల సురేంద్రబాబు, శ్రీనివాసరావు ఉమామహేశ్వరరావు, కిషోర్, సురేంద్రబాబు, వెంకటేశ్వర్లు బాబురావు సోమశేఖర రావు శ్రీనివాసరావు కుమారస్వామి పాల్గొన్నారు.



## వెన్నుపోటు దినం పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న బుచేపల్లి, అన్నా, అధిములపు,మెరుగ,దద్దల,బత్తుల



నమస్తే హైదరాబాద్ :
ఒంగోలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జూన్ నెల 4వ తేదీన జరుగు వెన్నుపోటు దినం పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,దర్శి శాసనసభ్యులు బుచేపల్లి శివప్రసాద్ రెడ్డి ,జిల్లా పరిషత్ చైర్మన్ బుచేపల్లి వెంకాయమ్మ , మాజి మంత్రులు అధిములపు సురేష్ ,మెరుగ నాగార్జున ,గిద్దలూరు మాజి శాసనసభ్యులు,మార్కాపురం నియోజకవర్గ వైయస్సార్సీపీ సమనవ్యకర్త అన్నా రాంబాబు ,ఒంగోలు వైయస్సార్సీపీ సమనవ్యకర్త చుండూరి రవి ,కనిగిరి నియోజకవర్గ వైయస్సార్సీపీ సమనవ్యకర్త దద్దల నారాయణ యాదవ్ ,పెద్దలు బత్తుల బ్రహ్మానందరెడ్డి మరియు తదితర నాయకులు పాల్గొన్నారు......

## 7న కనిగిరి డిపో యాత్రలు




నమస్తే హైదరాబాద్ : కనిగిరి ఆర్టీసీ డిపో మహానంది, అహెూబిలం, యాగంటికి కనిగిరి డిపో నుంచి 07 -06-25 శనివారం రాత్రి 08:00 గంటలకు సూపర్ లగ్జరీ బస్సు
బయలుదేరుతుందని డి ఎం ఒక ప్రకటనలో తెలిపారు.
ఈ యాత్ర ఆదివారం ఒక్క రోజులో పై పుణ్యక్షేత్రాలను దర్శించుకుని సోమవారం ఉదయం 05:00 గంటలకు కనిగిరి చేరును.
టిక్కెట్టు ధర: 1500/-మాత్రమే.
టికెట్ల కొరకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 9652260174 పేర్కొన్నారు.

## స్మశాన వాటికలో నాలుగు దహనశాల లకు శంకు స్థాపన చేసిన ఎమ్మెల్యే కృష్ణారెడ్డి

### - దాత రమేష్ రెడ్డి, రోటరీ క్లబ్ ప్రతినిధులను అభినందించిన ఎమ్మెల్యే

### - స్మశాన వాటిక అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని పిలుపు

నమస్తే హైదరాబాద్ : పట్టణం పరిధిలోని ఉత్తర శివార్లలోని రోటరీ క్లబ్ స్మశాన వాటికలో నాలుగు దహనశాలలకు శంకు స్థాపన కార్యక్రమాన్ని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి శనివారం నిర్వహించారు. అంకినపల్లి రమేష్ రెడ్డి సొంత నిధులతో సుమారు రూ.40 లక్షలు వెచ్చించి వీటిని రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివుడు నెలకొని ఉండే స్మశానం దేవాలయంతో సమానమని స్మశాన వాటికను ఆధునీకరించడానికి ముందుకు వచ్చిన దాతను ఈ సందర్భంగా అభినందించారు. కావలి పట్టణంలో ఉత్తరం వైపున ఉన్నటువంటి స్వర్గధామం కావలి హిందువుల పాలిట దేవాలయం అని, ఈ స్మశాన వాటికను రమేష్ రెడ్డి దాతృత్వంతో రోటరీ క్లబ్ వారి ఆధ్వర్యంలో శంకు స్థాపన చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ వారి అందరినీ పేరు పేరున అభినందిస్తున్నానన్నారు. దాతలు పోతూ తీసుకుపోయేది కీర్తి మాత్రమే అని, ఎన్ని కోట్లు గడించినా ఎన్ని ఆస్తులు సంపాదించినా ఆఖరికి ఆరు అడుగుల నేలే మనదని, మిగతాదంతా కూడా కీర్తి కోసమే అని అందుకే ఈ ప్రాంత అభివృద్ధికి ముందుకు వచ్చినటువంటి రమేష్ రెడ్డిని అభినందిస్తున్నానని అన్నారు. గతంలో కూడా ఎంతో మంది దాతలు దర్శి సేవా సంస్థ, డాక్టర్ ఓబయ్య, ఈవిఎస్, అభ్యుదయ సేవా సంస్థ, కనమర్లపూడి కోటేశ్వరరావు, ఇలా ఎంతో మంది దాతలు కూడా స్మశాన వాటికను అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. కావలిలో బాలకృష్ణారెడ్డి రెడ్డి



ఏర్పాటు చేసినటువంటి స్మశాన వాటిక, దివంగత కలికి యానాది రెడ్డిని ఖననం చేసిన పాపిరెడ్డి చెరువు పక్కన ఉన్న స్మశాన వాటిక, ఇలా ఈ మూడు ప్రాంతాలను దాతలు ముందుకువచ్చి అభివృద్ధి చేస్తే నిజంగా మన జన్మభూమికి మనం రుణం తీర్చుకున్నట్లవుతుందని తెలిపారు. స్మశాన వాటికల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని కోరారు.

## జడ్పీ సమావేశానికి హాజరైన ప్రజాప్రతినిధులు






నమస్తే హైదరాబాద్ : నగరంలోని పాత జిల్లా పరిషత్ కార్యాలయం లో జరిగిన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం శనివారం జరిగింది. ఈ సమావేశంలోఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి , కనిగిరి శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, సంతనూతలపాడు శాసనసభ్యులు బి. న్ విజయకుమార్ , దర్శి శాసనసభ్యులు బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి , నగర జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ , జడ్పీ చైర్పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ , ముఖ్య కార్యనిర్వాహణ అధికారి చిరంజీవి , వెంకట మురళి , తదితర అధికారులు పాల్గొన్నారు.

## రోడ్డు పై ఆగి ఉన్న లారీని ఢీ కొట్టిన బైక్..




నమస్తే హైదరాబాద్ : మార్కాపురం ...
మండలం చింతగుంట్ల సమీపంలో జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం...
రోడ్డు పై ఆగి ఉన్న లారీని ఢీ కొట్టిన బైక్..
బైక్ పై ఉన్న వ్యక్తి అక్కడికక్కడే మృతి.

## పించన్లు పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్న ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి



నమస్తే హైదరాబాద్ : నగరంలోని మాగుంట కార్యాలయం లో పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి పించన్లు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలోనగర మేయర్ గంగాడ సుజాత , నగర మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు , తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షులు కొటారి నాగేశ్వరావు పాల్గొన్నారు.

## జూన్ 2 న నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి ..



నమస్తే హైదరాబాద్ : పేదలందరికీ పట్టణాలలో రెండు సెంట్లు, గ్రామాలలో మూడు సెంట్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని గృహ నిర్మాణానికి ఐదు లక్షలు మంజూరు చేయాలని కోరుతూ మండల తహసిల్దార్ కార్యాలయం వద్ద సోమవారం నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిపిఐ నెల్లూరు జిల్లా సహాయ కార్యదర్శి పి మాలకొండయ్య తెలిపారు. స్థానిక కోటారెడ్డి భవన్ లో సిపిఐ కార్యవర్గ సమావేశం శనివారం జరిగింది. ఈ సందర్భంగా
పి.మాలకొండయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలల్లో భాగంగా పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా తాసిల్దార్ కార్యాలయం వద్ద కార్యక్రమం జరుగుతుందని ఈ కార్యక్రమానికి ప్రజలందరూ పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అదేవిధంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి.సురేష్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలం చెందిందని, ప్రభుత్వం వచ్చి సంవత్సర అయిన సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కందుకూరు నియోజకవర్గం కార్యవర్గ సభ్యులు ఎస్కే హుస్సేన్, వై. ఆనంద్ మోహన్, కే మురళి, నత్త రామారావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీఅభయాంజనేయ స్వామి ప్రతిష్టమహోత్సవ కార్యక్రమం



నమస్తే హైదరాబాద్ : జరుగుమల్లి గ్రామంలోని శ్రీ అభయ ఆంజనేయస్వామి ఆలయం దివ్య ప్రతిష్ట సంప్రోక్షణ మహోత్సవ కార్యక్రమానికి ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బెల్లం సత్యనారాయణ , ఎంపీపీ బెల్లం నిర్మల , కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మరిశెట్టి సీతారావమ్మకి నివాళులర్పించిన డాక్టర్ గజ్జల



నమస్తే హైదరాబాద్ : సత్తెనపల్లి రూరల్ మండలం రెంటపాళ్ళ గ్రామానికి చెందిన మారిశెట్టి సైదయ్య మాతృమూర్తి సీతారామమ్మ వయసు రిత్య పరమపదించారు. సీతారామమ్మ దశదిన కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించిన సత్తెనపల్లి నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త
డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి.
ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు మాజీ సొసైటీ అధ్యక్షులు కొర్లకుంట వెంకటేశ్వర్లు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త విద్యా సంవత్సరం 2025 - 2026.. ఏది ముఖ్యం

నమస్తే హైదరాబాద్ : మరో వారంలో ఆరంభమవుతున్న విద్యా సంవత్సరానికి.. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో విద్యార్థినీ, విద్యార్థులకు అవసరమైన కనీస సదుపాయాలు, విద్యా సామాగ్రి, అన్ని శాఖల ఉపాధ్యాయులు ఇలా ఎన్నో విషయాలను కలుపుకొని.. ముఖ్యంగా పాఠశాల పరిసరాలు, ఆట స్థలం, మంచినీటి వసతి ఇలా ప్రతి విషయాన్నీ ప్రధానోపాధ్యాయులు, విద్యా కమిటి వారు, విద్యార్థుల తల్లిదండ్రులు, మండల ప్రాథమిక విద్యాశాఖా సమీక్ష చేసుకోవలసిన అత్యవసర సమయం.
మండల, జిల్లా పరిషత్ పాఠశాలలకు ఎక్కువగా వచ్చేది ఆర్థికంగా వెనుకబడ్డ పేద వర్గాల పిల్లలు.. ప్రభుత్వం రోజూ ఒక్కక్క విద్యార్థిపై వందల్లో ఖర్చుపెడుతుంది.. సంవత్సరం ఆరంభంలోనే చదువులో వారి స్థాయిని, సమస్యనూ అర్థం చేసుకొని, వారి తల్లిదండ్రులను పిలిచి ఇంటి వద్ద వారి పర్యవేక్షణ కూడా సమన్వయము చేసుకోవాల్సిన భాద్యత ఉపాధ్యాయులపై ఉంది.
మార్పు రాత్రికిరాత్రి అసాధ్యం.. సమాజానికి చికిత్స ముందుగా పాఠశాలల నుండే ఆరంభం కావాలి. తండ్రి అవినీతిపరుడై.. డబ్బు కోసం అక్రమాలు, అడ్డగోలు పనులు చేస్తున్నప్పుడు ప్రశ్నించాల్సింది ముందు పిల్లలు, విజ్ఞులైన కుటుంబ సభ్యులు. సమూల మార్పు విద్యతోనే సాధ్యం.. విద్యాభివృద్ధి పెరగాలి..ఈ విద్యా సంవత్సరం ప్రభుత్వ, ప్రజల సహకారంతో, సమూల మార్పులతో యువతరం విద్యార్థుల ఉజ్జ్వల భవితకు బాట వేయాలని ఆశిస్తున్నాం.. జై హింద్..



## వాహనాలు తనిఖీ నిర్వహించిన ఎస్సై గిరిబాబు




నమస్తే హైదరాబాద్ : పెదకూరపాడు గ్రామంలో అంబేద్కర్ బొమ్మ వద్ద సత్తనపల్లి అమరావతి ప్రధాన రహదారిలో పెదకూరపాడు మండల ఎస్సై గిరిబాబు శనివారం వాహనాలు తనిఖీ నిర్వహించారు సందర్భంగా సరైన పత్రాలు లేని వాహనాలకు జరిమానాధించారు హెల్మెట్ పెట్టుకుని వాహనం నలపాలని, పెద్దలు పిల్లలకు వాహనాలు ఇవ్వొద్దని మైనర్లు వాహనాలు నడపరాదని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్స్ యాదవ్, సుధీర్ తదితరులున్నారు

## సీతారామస్వామి విగ్రహా ప్రతిష్టా కార్యక్రమం.. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



నమస్తే హైదరాబాద్ : . పోకూరి మాల్యాద్రి,మండలం లోనిచుండి పంచాయతీలోని కాకర్లపాలెం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామ స్వామి విగ్రహా ప్రతిష్టా కార్యక్రమానికి ఏం ఎల్ ఏ ఇంటూరి నాగేశ్వరరావు శనివారం హాజరయ్యారు.
ముందుగా వేద పండితులు ఆయనకు స్వాగతం పలికారు.అనంతరం ఆలయ మండపంలో అర్చకులు వేద ఆశీర్వాదం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని నియోజకవర్గంలోని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ముందుగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఇంటూరి నాగేశ్వరరావు కి గ్రామస్తులు పెద్ద ఎత్తున హాజరై డప్పు వాయిద్యాలతో, బాణాసంచా కాలుస్తూ ఘన స్వాగతం పలికారు.ప్రత్యేక పూజలు అనంతరం గ్రామస్తులు ఆయనని ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహాం, నల్లబోతుల కొండలరావు, హరికృష్ణ, లక్ష్మీ, బ్రహ్మయ్య, రమణయ్య ,తదితర నాయకులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ సీతారామచంద్ర స్వామి ప్రతిష్ట మహోత్సవంలో మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్



నమస్తే హైదరాబాద్ : సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం అనంతగిరి మండల పరిధిలోని బొజ్జగూడెం తండా గ్రామంలో నూతన కోదండ రామాలయం నందు శ్రీ మహాగణపతి, శ్రీ సీతారామచంద్ర లక్ష్మణ, ఆంజనేయ, శ్రీ బాలాజీ, శిఖర ద్వారపాలక శ్రీ దసాంజనేయ కీర్తి ధ్వజస్తంభ ప్రతిష్ట స్వాముల వారి విగ్రహ ప్రతిస్టాపన ఉత్సవ పూజా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అనంతగిరి మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భూపాల్ రెడ్డి, బోజ్జగూడెం తండా గ్రామం అనంతగిరి మండలం బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గుగులోతు శ్రీనివాస్ నాయక్, తదితరులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సచివాలయం ఉపయోగం లోకి తీసుకురండి




నమస్తే హైదరాబాద్ : పెదకూరపాడు గ్రామంలోని ముస్లిం కాలనీలో బస్టాండ్ సమీపంలో ఉన్న గ్రామ సచివాలయాన్ని అందుబాటులోకి తీసుకురావాలని మైనార్టీ నాయకులు కరీముల్లా శనివారం అన్నారు అలంకార ప్రాయానికి తప్ప దేనికి పనికి రావట్లేదని తెలిపారు గ్రామంలో సుమారు 4000 ఓటర్లు ఉన్న ముస్లిం కాలనీకి సపరేటు సచివాలయం కావాలని ఆయన అన్నారు సంబంధిత అధికారులు స్పందించి వెంటనే సచివాలయాన్ని అందుబాటులోకి తీసుకురావాలని కరీముల్లా తెలిపారు ఈ కార్యక్రమంలో పెదకూరపాడు మాజీ తెదేపా ఉప సర్పంచ్ మస్తాన్ షరీఫ్, యువ నాయకులు దిలీప్, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు

## ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ని కలిసిన తానికొండ ఆంజనేయులు




నమస్తే హైదరాబాద్ : ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ను కందుకూరు మండలం దివివారిపాలెం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు తానికొండ ఆంజనేయులు ఎస్పీదామోదర్ ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చంను అందజేశారు.

## పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో చీరాల టిడిపి ఎమ్మెల్యే

నమస్తే హైదరాబాద్ : వేటపాలెం: శనివారం ఉదయం వేటపాలెం పంచాయతీలో వేటపాలెం గడియారం స్తంభం దగ్గర ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేసిన చీరాల నియోజకవర్గ శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య .ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాలకొండయ్య మాట్లాడుతూ:- 1వ తేదీన ఆదివారం సెలవు కావడం వలన ఒక రోజు ముందుగా 31 వ తారీకునే పెన్షన్ ఇచ్చే ఆలోచన ఎంతో గర్వంగా చెప్పుకునే విషయమని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ అందించడం సంతోషదాయకమని ఎమ్మెల్యే మాలకొండయ్య అన్నారు. ఒకరోజు ముందుగానే పెన్షన్ అందిస్తున్న ఈ ప్రభుత్వం మంచి ప్రభుత్వం అని పెన్షన్దారులు తెలియజేస్తున్నారన్నారు. 31వ తేదీనే పెన్షన్ తీసుకుంటున్న అర్హులు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదికారులు,తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులుహాపాల్గొన్నారు



## పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



నమస్తే హైదరాబాద్ : పొకూరీ మాల్యాద్రి,మండలం లోనిచుండి పంచాయతీలోని కాకర్ల పాలెం గ్రామంలో ఏం ఎల్ ఏ ఇంటూరి నాగేశ్వరరావు శనివారం పెన్షన్ పంపిణీ కార్యక్రమానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన పెన్షన్ లబ్ధిదారులకు ఇళ్లకు వెళ్లి స్వయంగా పెన్షన్ డబ్బులను అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రజా సంక్షేమంలో పింఛనుదారులు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో ఒకటో తేదీ సెలవు దినం కావడంతో ఒకరోజు ముందుగానే పెన్షన్లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే పెన్షన్ల కోసం 34 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశామన్నారు. పేదలకి ఎప్పటికప్పుడు పెన్షన్లు పెంచిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుందన్నారు. ఏదైనా విపత్కర పరిస్థితుల్లో లబ్ధిదారులు ఒక నెలలో పెన్షన్ తీసుకోకపోయినా కానీ, తరువాత నెలలో పెన్షన్ ఒకే సారి తీసుకునే అవకాశాన్ని కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కల్పించారని తెలియజేశారు.

ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చటానికి కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని త్వరలో చదువుకునే పిల్లలు ఇంట్లో ఎంతమంది ఉంటే అంత మందికి జూన్ 12న తల్లికివందనం పథకం, అన్నదాత సుఖీభవ ఆగస్టు 15వ తేదీన మహిళలకు ఉచిత బస్సు పథకం వంటి పథకాలను అమలు చేస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సంక్షేమ క్యాలెండర్ ను ప్రకటించారని తెలియజేశారు.. ఇప్పటికే ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం మరియు 5 రూపాయలకే అన్నా క్యాంటీన్లో భోజనం వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలుపరుస్తుందని, నిరుద్యోగుల కోసం మెగా డీఎస్సీ ను కూటమి ప్రభుత్వం నిర్వహిస్తుందని ఆయనతెలియజేశారు.

ఈ కార్యక్రమంలో వలేటివారిపాలెం మండలం ఎంపీడీవో నరేంద్ర వర్మ, మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, కాకుమాని హర్ష, గ్రామ పార్టీ నాయకులు నల్లబోతుల కొండలరావు, హరికృష్ణ, లక్ష్మి, బ్రహ్మయ్య, రమణయ్య, తదితర నాయకులు పాల్గొన్నారు.

## బచ్చలకూరి జార్జ్ గారికి అశ్రు నివాళి




మహనీయుడు,మహానుభావుడు, విద్యావంతుడు, స్నేహశీలి, నిరాంబరుడు, సహాయశీలి ,రచయిత,గొప్ప మానవతావాది ఎందరో విద్యార్థులను ఉన్నత శిఖరాలకు అవరోదింపచేసిన తమ్మరబండపాలెం పాత ఎస్సీ కాలనీకి చెందిన మాజీ ప్రధానోపాధ్యాయులు బచ్చలకూరి జార్జ్ గారు కొంత సమయం క్రితమే అకాల మరణం చెందినారని తెలియజేయుటకు చింతించుకున్నాము. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆ దేవుణ్ణి కోరుకుంటున్నము.

మీలాంటి గొప్ప వ్యక్తి కోల్పోవటం ఎంతో బాధాకరం

## వ్యక్తి ఉరి వేసుకుని ఆత్మహత్య....

నమస్తే హైదరాబాద్ : అర్ధవీడు మండలం అర్ధవీడులో షేక్ మహబూబ్ వలి అనే వ్యక్తి ఉరి వేసుకుని ఆత్మహత్య....పూర్తి వివరాలు పోలీస్ విచారణలో తెలియాల్సి ఉంది....



## సుదీర్ఘ కాలం పాటు సేవలందించి పదవీ విరమణ పొందిన ఎస్బీ డీఎస్పీ మరియు నలుగురు ఎఆర్ సిబ్బందిని సన్మానించి, ఆత్మీయ వీడ్కోలు

నమస్తే హైదరాబాద్ : విధుల పట్ల ఉన్న నిబద్ధత, అంకితభావంతో జిల్లా పోలీస్ శాఖకు అందించిన సేవలు మరువలేనిది:జిల్లా ఎస్పీ

పోలీసుశాఖ సేవలను వెలకట్టలేం %-% కుటుంబ సభ్యుల సమక్షంలో ఘనంగా సాగిన ఆత్మీయ వీడ్కోలు పోలీస్ శాఖలో సుధీర్ఘకాలం పాటు విశిష్ట సేవలందించి శనివారం పదవి విరమణ పొందిన స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీ యన్.సురేష్ బాబు (36 సం' సర్వీస్) మరియు ఆర్మడ్ రిజర్వ్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న 1) ఏ.వెంకటేశ్వరరావు, %ూ=ుజ%.2150, 43 సం' సర్వీస్, 2) వివి భాస్కర్ రెడ్డి, %ూ=ుజ%.2072, 40 సం' సర్వీస్, 3) కె.వెంకట రంగారావు , %ూ=ుజ%. 1999, 36 సం' సర్వీస్ మరియు 4) కె. వి.రంగారెడ్డి, %ూ=ుజ%.2017, 35 సం' సర్వీస్ లను జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ , మరియు పోలీస్ అధికారులు శాలువా, పుష్పగుచ్ఛాలతో సత్కరించి, జ్ఞాపికలను అందచేసి ఘనంగా ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ . మాట్లాడుతూ . పోలీస్ శాఖకు సుధీర్ఘకాలం పాటు నిబద్ధత, అంకితభావంతో అందించిన సేవలను ఎప్పటికీ మరువలేమని, విధి నిర్వహణలో కేటాయించిన అన్ని విధులు సమర్ధవంతంగా పనిచేసి మంచి అధికారులుగా పేరు తెచ్చుకోవడం అభినందనీయమన్నారు. నేరాల నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణలో చూపిన నైపుణ్యం, పట్టుదల పోలీస్ శాఖలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయంగా నిలుస్తుందన్నారు. ఆయన సర్వీసులో అనేక క్లిష్టమైన కేసులు ఎదురైనప్పటికీ, మనోధైర్యంతో, నాయకత్వ నైపుణ్యంతో వాటిని విజయవంతంగా పరిష్కరించారని తెలిపారు. రిటైర్మెంట్ అనేది సేవకు ముగింపు కాదన్నారు. సాధారణ బందోబస్తు నుండి శాంతిభద్రతల పరిరక్షణ విధుల్లో ఏ. ఆర్ సిబ్బంది పాత్ర కీలకమన్నారు. ఎటువంటి రిమార్కులు లేకుండా 35-43 సం.లు పోలీసుశాఖకు సేవలందించడం అభినందనీయమన్నారు. వారి యొక్క సర్వీస్ లో రివార్డ్స్,



సేవాపతకం, ఉత్తమ సేవాపతకం, గుడ్ సర్వీస్ పొందియున్నారు. ఉద్యోగ బాధ్యతలతో పాటు, కుటుంబ బాధ్యతలను కూడా చక్కగా నిర్వర్తించి, వారి పిల్లలను మంచి విద్యావంతులుగా తీర్చిదిద్ది, వారు ఉన్నత స్థానంలో నిలిచేలా చేసారన్నారు. రిటైర్మెంట్ అనంతరం ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, జీవితాన్ని ఆయురారోగ్యాలతో కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. సకాలంలో రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందేటట్లు అన్ని చర్యలు తీసుకుంటామని, వచ్చిన డబ్బులను జాగ్రత్తగా ప్రణాళిక ప్రకారం ఉపయోగించుకోవాలన్నారు. పదవీ విరమణ తర్వాత కూడా మీరు పోలీసు కుటుంబంలో సభ్యులేనని భవిష్యత్తులో ఎటువంటి సహకారం అవసరమైనా పోలీసుశాఖ తప్పకుండా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ఎఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, ఎస్బీ ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, ట్రాఫిక్ సీఐ పాండురంగారావు, వై.పాలెం సీఐ ప్రభాకర్, ఆర్ఐ సీతారామిరెడ్డి, ఎఆర్ఎస్సై తిరుపతి స్వామి, సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఫ్లైఓవర్ బ్రిడ్జి కోసం బైపాస్ రోడ్డుపై ధర్నా నిర్వహించిన గ్రామాల ప్రజలు


### వందలాది మంది మృతి చెందారని ఆవేదన మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి, స్పందించి ఫ్లై ఓవర్ నిర్మించాలని విజ్ఞప్తి

నమస్తే హైదరాబాద్ : కోదాడ కట్టకొమ్ములగూడెం గ్రామాల మధ్య కోదాడ శివార్లలో బైపాస్ రోడ్డు పై ఫ్లై ఓవర్ నిర్మించాలని బాబు నగర్, రామాపురం, నరసింహపురం, కట్ట కొమ్ములగూడెం, ఆర్లగూడెం, రామచంద్ర నగర్, కొండాపురం, ఉత్తం పద్మావతి కాలనీ, తదితర గ్రామాల ప్రజలు వందలాది మంది బైపాస్ రోడ్డుపై శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు మాట్లాడుతూ, నిత్యం ఈ రోడ్డుపై నుండి వందలాది మంది ప్రజలు ఆయా గ్రామాల నుండి కోదాడకు విద్యా, వైద్యం, ఉపాధి కోసం వచ్చి వెళుతుంటారని రోడ్డు దాటేటప్పుడు వేగం వచ్చే వాహనాలు ఢీకొని వందలాది మంది ప్రాణాలు గాలిలో కలిసిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటి నుండి బయలుదేరిన వ్యక్తి ఈ రోడ్డు దాటి ఇంటికి వచ్చేవరకు గ్యారెంటీ లేదని కన్నీటి పర్యాంతమయ్యారు. ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని రోడ్డు దాటాల్సిన పరిస్థితి ఏర్పడిందని వాపోయారు. గత ప్రభుత్వంలో కూడా ఫ్లై ఓవర్ నిర్మించాలని అనేకసార్లు ఆందోళన చేసినప్పటికీ పట్టించుకోలేదని వాపోయారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే



పద్మావతి, చొరవ చూపి బైపాస్ రోడ్డుపై ఫ్లై ఓవర్ నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. కాగా వందలాది మంది మహిళలు పురుషులు రోడ్డుపై బైఠాయించడంతో పెద్ద ఎత్తున ట్రాఫిక్ జామ్ అయింది విషయం తెలుసుకున్న కోదాడ పట్టణ సీఐ శివశంకర్ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకున్నారు. బాధితులతో మాట్లాడి ధర్నా విరమింప చేశారు. సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇవ్వడంతో గ్రామస్తులు ఆందోళన విరమించారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రాయబారపు వెంకటేశ్వర్లు, పాయలు కోటేశ్వరరావు, భారత వికలాంగుల రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేష్, వివిధ పార్టీల నాయకులు, మాజీ సర్పంచ్ నిగడాల వీరయ్య, తిపిరి శెట్టి సత్యమయ్య, చారి, సందీప్, అయినాల ఉపేందర్, నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, బొబ్బయ్య, తిప్పిరి శెట్టి వీరయ్య, రాయబారపు రాజేష్, పది గ్రామాల ప్రజలు వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## జాతీయ నాయకుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు శుభాకాంక్షలు తెలియజేసిన అమరావతి బ్రాండ్ అంబాసిడర్ అంబుల వైష్ణవి



నమస్తే హైదరాబాద్ : జాతీయ నాయకుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు శుభాకాంక్షలు తెలియజేసిన అమరావతి బ్రాండ్ అంబాసిడర్ అంబుల వైష్ణవి డాక్టర్ మనోజ్ మహానాడు 3రొజుల సభలని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు అన్న అమరావతి బ్రాండ్ అంబాసిడర్ అంబుల వైష్ణవి డాక్టర్ మనోజ్ మీడియా ద్వారా తమ మనస్సులోని మాటలను పంచుకొన్నారు ఈ సందర్భముగా మాట్లాడుతూ వైద్య విద్యని అభ్యసిస్తున్న అమరావతి బ్రాండ్ అంబాసిడర్ అంబుల వైష్ణవి కడపలో జరిగిన మహానాడు సభలకు రాలేకపోయానని గద్గస్వరంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని, తోటి నాయకుల్ని కలవలేకపోయానని ఎప్పటికప్పుడు మహానాడు విశేషాలు తెలుసుకున్నానని తెలుగుదేశం పార్టీ ద్వారా రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని ఆశాభావాన్ని వ్యక్త పరుస్తూ చంద్రన్న పై ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చెయ్యరని, తెలుగుదేశం పార్టీ జాతీయ నాయకుడుగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని ప్రపంచ పట చరిత్రలో రాబొవు రోజుల్లో ఆంధ్ర రాష్ట్రం మొత్తం అభివృద్ధి పదంలో నడిపిస్తారని,ఎన్డీఏ కూటమి ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు చేస్తున్న కృషి అభినందనీయమని, ప్రధానమంత్రి మోడీ ఆంధ్ర రాష్ట్రం ని అభివృద్ధి పదంలో నడపటానికి సహాయ సహకారాలు అందిస్తున్నారని, తొందర్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనుమతి ద్వారా 100 కోట్లు విరాళాలు సేకరించి తన వంతుగా రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తానన్నారు, డాక్టర్ మనోజ్ మాట్లాడుతూ జాతీయ తెలుగుదేశం పార్టీగా ఎదిగి చెరగని ముద్ర వేసిందని ఏకగ్రీవంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులుగా ఎన్నుకోవడం శుభసూచకమని ఆంధ్రరాష్ట్ర అభివృద్ధికి శుభ పరిణామంమన్నారు

# సినిమా



## 'దయచేసి నన్ను మన్నించండి'..

ఒకప్పటి కోలీవుడ్ డైరెక్టర్ ఎస్ జే సూర్య ఇప్పుడు విలన్ పాత్రలతో అదరగొడుతున్నాడు. తమిళంతో పాటు తెలుగులోనూ వరుసగా సినిమాలు చేస్తున్నాడు. ఆ మధ్యన రామ్ చరణ్ హీరోగా నటించిన గేమ్ ఛేంజర్ సినిమాలో విలన్ గా అదరగొట్టాడు ఎస్ జే సూర్య. అంతకు ముందు న్యాచురల్ స్టార్ నాని హీరోగా నటించిన సరిపోదా శనివారం మూవీలోనూ ప్రతినాయకుడిగా విలనిజం పండించాడు. అవినీతిపరుడైన పోలీస్ అధికారి దయా పాత్రలో అందరినీ భయపెట్టాడు. ఈ పాత్రకు విమర్శకుల ప్రశంసలు దక్కాయి. ఇప్పుడిదే పాత్రకు గాను మరో గొప్ప గుర్తింపు దక్కింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రకటించిన గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డు ల్లో ఉత్తమ సహాయ నటుడిగా ఎంపికయ్యాడు ఎస్ జే సూర్య. ఇందుకు గానూ హీరో నేచురల్ స్టార్ నాని సోషల్ మీడియా వేదికగా సూర్యకు అభినందనలు తెలియజేశాడు. 'కంగ్రాట్స్ సర్. మీరు ఈ సినిమాకి కేవలం సహాయ నటుడు మాత్రమే కాదు. మీరు అన్నీ. ఈ అవార్డుకు మీరు అన్ని విధాలా అర్హులు' అని సూర్యపై ప్రశంసలు కురిపించాడు నాని. అయితే ఆ సమయంలో సినిమా షూటింగ్ పనుల్లో బిజీగా ఉన్న ఎస్ జే సూర్య 'థ్యాంక్స్ అంటూ కేవలం ఒక్క మాటలో రిప్లై ఇచ్చాడట. 'చాలా ధన్యవాదాలు నేచురల్ స్టార్ నాని గారు' అని నాని రిప్లై ఇచ్చాడట. అయితే ఇది సరైన పద్ధతి కాదని గ్రహించిన ఎస్.జె. సూర్య శనివారం నానీకి క్షమాపణలు చెపుతూ ఓ నోట్‌ను రిలీజ్ చేశాడు. 'మై డియర్ నేచురల్ స్టార్ నాని గారికి.. దయచేసి నన్ను క్షమించండి. షూటింగ్ మధ్యలో ఉండటం వల్ల మీ అభినందనలపై సరిగా స్పందించలేకపోయాను. మీకు కేవలం 'థాంక్యూ సర్' అని చెప్పడం సరికాదని నాకు తెలుసు. మీరు, దర్శకుడు వివేక్ గారు మద్దతుగా లేకపోతే ఈ ప్రయాణం సాధ్యమయ్యేది కాదు. మీరు తెరపై మాత్రమే కాదు నిజ జీవితంలో కూడా హీరో. మీ అభినందనలకు, మరోసారి హృదయపూర్వక కృతజ్ఞతలు' అని రాసుకొచ్చారు సూర్య.ప్రస్తుతం ఈ నటుడు చేసిన ట్వీట్ నెట్టింట వైరలవుతోంది. ఎలాంటి మొహమాటం లేకుండా క్షమాపణలు చెప్పిన సూర్యపై సినీ అభిమానులు, నెటిజన్లు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.



## విటమిన్ బి 12 లోపంతో బాధపడుతున్నారా..?



మన శరీరంలో విటమిన్ బి 12 తగినంత లేకపోతే అనేక సమస్యలు ఎదుర్కొవాల్సి వస్తుంది. ముఖ్యంగా అరికాళ్లు, అరచేతుల తిమ్మిర్లు ఎక్కువగా వస్తుంటాయి. అయితే, దీనిని భర్తీ చేసేందుకు తగిన ఆహారాన్ని తీసుకోవచ్చు. అయితే దీన్ని పెంచుకోవడానికి ఆహారంలో ఏయే అంశాలు చేర్చుకోవాలో చాలా మందికి తెలియదు. కాబట్టి, అందుకు అవసరమైన ఆహారాలేంటో తప్పనిసరిగా తెలుసుకోవాల్సి ఉంటుంది. పెరుగులో కొంత మొత్తంలో విటమిన్ బి 12 ఉ ంటుంది. కానీ మీరు దానికి పోషక ఈస్ట్ జోడించినప్పుడు, ఇందులోని బి 12 మరింత ఎక్కువ అవుతుంది. ముఖ్యంగా శాకాహారులకు ఇది ఎంతో మేలు చేస్తుంది.పోషక ఈస్ట్ అనేది ప్రత్యేక ఆహార-గ్రేడ్ ఈస్ట్ నుండి తయారైన పసుపురంగు పొడి. దీనికి కృత్రిమంగా విటమిన్ బి12 కలుపుతారు. ఇది జున్ను వలె రుచిగా ఉంటుంది. మరియు మార్కెట్లో సులభంగా లభిస్తుంది. మీరు 1 కప్పు పెరుగులో 1 టీస్పూన్ పోషక ఈస్ట్ తీసుకోవచ్చు. దీన్ని బ్రేక్ ఫాస్ట్ లేదా లంచ్ తో తీసుకోవచ్చు. రుచిని పెంచడానికి మీరు కొద్దిగా నల్ల ఉప్పు లేదా కాల్చిన జీలకర్రను జోడించవచ్చు. రోజూ పెరుగులో 1-2 టీస్పూన్ల న్యూట్రీషియస్ ఈస్ట్ కలిపి తీసుకుంటే సరిపోతుంది. ఇది మీ రోజువారీ విటమిన్ బి 12 అవసరాన్ని చాలావరకు నెరవేరుస్తుంది.అయితే, ఇది ప్రత్యేకించి మీరు మాంసం, చేపలు తినకపోతే. ఈ మిశ్రమం విటమిన్ బి 12 లోపాన్ని తొలగిస్తుంది. ఇది అలసట, బలహీనత మరియు మతిమరుపు వంటి సమస్యలను తగ్గిస్తుంది. పెరుగు ప్రోబయోటిక్ కాబట్టి ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మీకు ఈస్ట్ అలెర్జీ ఉంటే లేదా మీరు ఏదైనా ప్రత్యేక మందులు తీసుకుంటుంటే, వైద్యుడిని అడిగిన తర్వాత మాత్రమే తీసుకోండి. పెరుగులో లాక్టోస్ ఉంటుంది, కాబట్టి లాక్టోస్ అసహనం ఉన్నవారు జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రతిరోజూ పెరుగు మరియు పోషక విలువలు తీసుకోవడం ద్వారా, మీ శరీరంలో విటమిన్ బి 12 స్థాయి క్రమంగా మెరుగుపడుతుంది. శాకాహారులు బి 12 పొందడానికి ఇది సరళమైన, చౌకైన మరియు ప్రభావవంతమైన మార్గం.

## మీ భార్య పేరు మీద ఇల్లు కొంటున్నారా? ఇలా రిజిస్టర్ చేసుకోండి..



ప్రస్తుత ద్రవ్యోల్బణ యుగంలో ఇల్లు కొనడం అనేది ఒక సాధారణ వ్యక్తి జీవితంలో అతిపెద్ద ఆర్థిక అడుగు. అటువంటి పరిస్థితిలో మీరు కొన్ని ప్రభుత్వ ప్రోత్సాహకాలను సరిగ్గా ఉపయోగించుకుంటే ఇల్లు కొనేటప్పుడు లక్షల రూపాయలు ఆదా చేయవచ్చు. ముఖ్యమైన మార్గాలలో ఒకటి ఇంటిని నేరుగా భార్య లేదా ఏదైనా స్త్రీ పేరు మీద నమోదు చేయడం.మహిళలను ప్రోత్సహించడానికి, వారి ఆర్థిక భాగస్వామ్యాన్ని పెంచడానికి మహారాష్ట్ర ప్రభుత్వంతో సహా అనేక రాష్ట్ర ప్రభుత్వాలు గృహ కొనుగోళ్లపై స్టాంప్ డ్యూటీలో ప్రత్యేక ఉపశమనం కల్పించాయి. ముఖ్యంగా మహారాష్ట్రలో మహిళా కొనుగోలుదారులకు స్టాంప్ డ్యూటీపై 1 శాతం తగ్గింపు అందిస్తోంది. ఈ మొత్తం చిన్నదిగా అనిపించినప్పటికీ, కోట్ల విలువైన లావాదేవీలలో లక్షల రూపాయలు ఆదా చేయవచ్చు.ఇల్లు కొనుగోలు చేసేటప్పుడు అమ్మకపు ధరలో కొంత శాతంగా స్టాంప్ డ్యూటీ చెల్లించబడుతుంది. మహారాష్ట్రలో ఈ రేటు సాధారణంగా పురుషులకు 6 శాతం వరకు ఉంటుంది. అయితే ఇల్లు ఒక మహిళ పేరు మీద రిజిస్టర్ చేయబడితే వారికి రేటు 5 శాతం మాత్రమే. ఉదాహరణకు ఒక ఇంటి విలువ రూ.50 లక్షలు అయితే పురుష కొనుగోలుదారుడు రూ.3 లక్షలు స్టాంప్ డ్యూటీ (6%) గా చెల్లించాలి. కానీ అదే ఇంటిని ఒక మహిళ పేరు మీద కొనుగోలు చేస్తే, అప్పుడు సుంకం రూ. 2.5 లక్షలు (5%) మాత్రమే. అంటే రూ.50 వేలు ఆదా అవుతుంది.

ఈ ప్రయోజనాలను పొందడానికి కొన్ని షరతులు:

ఇల్లు పూర్తిగా స్త్రీ పేరు మీద రిజిస్టర్ అయి ఉండాలి.కొన్ని రాష్ట్రాల్లో ఉమ్మడి యాజమాన్యం విషయంలో కూడా పాక్షిక మినహాయింపు లభిస్తుంది.

ఒక మహిళ పేరు మీద ఇల్లు కొనుగోలు చేసి కొన్ని సంవత్సరాల తర్వాత మరొకరి పేరు మీదకు బదిలీ చేసినట్లయితే మినహాయింపును రద్దు చేయవచ్చు.ఇతర ప్రయోజనాలు:చాలా బ్యాంకులు మహిళా గృహ కొనుగోలుదారులకు తక్కువ వడ్డీ రేట్లకు గృహ రుణాలను అందిస్తున్నాయి.

ఇంటిపై స్త్రీ పేరు ఉండటం వల్ల భవిష్యత్తులో ఆదాయం ఆధారంగా పన్ను ఉపశమనం పొందడంలో కూడా సహాయపడుతుంది.

మహిళా సాధికారత ప్రోత్సహించబడుతుంది. అలాగే ఇంట్లో వారి హక్కులు పెరుగుతాయి.

ఇలా రిజిస్టర్ చేసుకోండి:ఇల్లు కొనే ముందు రిజిస్ట్రేషన్ కి వెళ్ళే ముందు ఎవరి పేరు మీద యాజమాన్యం కావాలో నిర్ణయించుకోండి. డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ సమయంలో మీరు మహిళా కొనుగోలుదారు అని పేర్కొనండి. అలాగే సంబంధిత డాక్యుమెంట్లతో పాటు డిస్కౌంట్ కోసం దరఖాస్తు చేసుకోండి.

## ఇదేం కర్మరా దేవుడా! ఫైనల్‌కు ముందు ఇంగ్లాండు వెళ్లనున్న RCB

%రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (%=జదీ%) ఈ ఐపీఎల్ సీజన్‌లో అద్భుత ప్రదర్శనతో ముందుకు దూసుకెళ్తోంది. లక్నో సూపర్ జెయింట్స్‌పై గొప్ప గెలుపుతో లీగ్ దశను రెండో స్థానంలో ముగించిన %=జదీ%, అనంతరం క్వాలిఫైయర్ 1లో పంజాబ్ కింగ్స్‌ను ఓడించి తొమ్మిదేళ్ల తర్వాత ఫైనల్‌కి అడుగుపెట్టింది. 2016లో జరిగిన చివరి ఫైనల్ మ్యాచ్‌లో ఘోరంగా ఓడిన బాధను ఈసారి జట్టు తుడిచేయాలని ప్రయత్నిస్తోంది. జూన్ 3న అహ్మదాబాద్‌లో జరగనున్న ఫైనల్‌కు ముందు, జట్టు కొన్ని ముఖ్యమైన నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది.టిమ్ డేవిడ్ ఆడతాడా?ఆస్ట్రేలియన్ ఆల్‌రౌండర్ టిమ్ డేవిడ్, సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్‌లో హ్యామ్‌స్ట్రింగ్ గాయంతో ఆటకు దూరమయ్యాడు. తరువాతి రెండు మ్యాచ్‌లకు అతను అందుబాటులో లేదు. అతను ప్రస్తుతం నడవడంలో కూడా ఇబ్బంది పడుతున్నట్టు కనిపించాడు. కానీ అతడిని ఫైనల్ కోసం విశ్రాంతినివ్వడం కావచ్చని భావిస్తున్నారు. టిమ్ డేవిడ్ ఈ సీజన్‌లో 9 ఇన్నింగ్స్‌ల్లో 187 పరుగులు 185.14 స్ట్రైక్ రేట్‌తో చేశాడు. ఒక అర్ధ సెంచరీ మాత్రమే ఉన్నా, క్రితిక్షణాల్లో అతని బ్యాటింగ్ %=జదీ%కు గెలుపు దగ్గరకి తీసుకువచ్చింది.లియామ్ లివింగ్స్టన్ బెంచ్ అవుతాడా?

ఇంగ్లాండ్ ఆటగాడు లివింగ్స్టన్ ఈ సీజన్‌లో పూర్తిగా ఫామ్‌లో లేదని చెప్పాలి. 9 మ్యాచ్‌లు ఆడి కేవలం 87 పరుగులే చేశాడు. 2 సార్లు డక్, మరో 2 సార్లు సింగిల్ డిజిట్ స్కోరు. అతని ఏకైక మంచి ఇన్నింగ్స్ 54 పరుగులు చేసిన మ్యాచ్‌ను %=జదీ% ఓడిపోయింది. బౌలింగ్‌లో కూడా అతను కేవలం రెండు వికెట్లే తీసాడు. టిమ్ డేవిడ్ అందుబాటులో ఉంటే, లివింగ్స్టన్‌ను తప్పించడం ఖాయం. లేకపోతే మనోజ్ భండగే మరోసారి అవకాశం పొందవచ్చు.

నెం.3 బ్యాటింగ్ స్థానంలో ఎవరు?%=జదీ%కు ఇది మరొక కీలక నిర్ణయం. కెప్టెన్ రాజత్ పాటిదార్ సాధారణంగా నెం.4లో స్ఫూర్తిదాయకంగా ఆడుతున్నాడు. అతని స్ట్రైక్ రేట్ నెం.4లో 165.21 ఉండగా, నెం.3లో 145.40 మాత్రమే ఉంది. కాబట్టి పాటిదార్‌ను నెం.4లో కొనసాగించే అవకాశం ఉంది. నెం.3లో మయాంక్ అగర్వాల్ కొనసాగించే అవకాశం ఎక్కువగా ఉంది. అతను %ఖూా%లో నెం.3 స్థానంలో 525 పరుగులు చేశాడు. ఫిల్ సాల్ట్ అందుబాటులో ఉంటాడా?ఇంగ్లాండ్ ఓపెనర్ ఫిల్ సాల్ట్ త్వరలో తండ్రి కాబోతున్నాడు. అతని అందుబాటుపై అస్సలు స్పష్టత లేదు. అతను లేకపోతే టిమ్ సీఫర్ట్‌కు మొదటి మ్యాచ్ అవకాశం ఇవ్వవచ్చు. సాల్ట్ 12 ఇన్నింగ్స్‌ల్లో 387 పరుగులు చేశాడు. 175.90 స్ట్రైక్ రేట్, నాలుగు అర్ధ సెంచరీలు. అతను కోహ్లీతో కలిసి %=జదీ%కి మంచి ఆరంభాన్ని ఇచ్చాడు.

నువాన్ తుషారను అదనపు బౌలర్‌గా వాడతారా?నువాన్ తుషారకు లుంగి ఎంగిడీ వెలుపలకు వెళ్లిన తర్వాత అవకాశమొచ్చింది. అతను %బూా+%పై 1/26 బౌలింగ్ ఫిగర్స్‌తో ఆకట్టుకున్నాడు.%దీశ్రీవంంఅఅస్త్ర వీబఓఖుతీఖుఝఅఱ% జట్టులో ఉన్నా, తుషారాకే మళ్లీ అవకాశం రావచ్చు. కానీ టిమ్ డేవిడ్ అందుబాటులో ఉంటే, విదేశీ ఆటగాళ్లలో సాల్ట్, రోమారియో షెపర్డ్, జోష్ హేజిల్వుడ్ ఉంటారు. అప్పుడు తుషారకు అవకాశం తక్కువగా ఉంటుంది.టిమ్ డేవిడ్ ఫిట్ అయితే, లివింగ్స్టన్ బెంచ్ అవుతాడు. మయాంక్ అగర్వాల్ నెం.3లో బ్యాటింగ్ చేస్తాడు. ఫిల్ సాల్ట్ అందుబాటులో లేకపోతే, టిమ్ సీఫర్ట్ డెబ్యూ చేసే అవకాశం ఉంది. తుషారా అడిషనల్ పేసర్‌గా ఆడే అవకాశం ఉన్నా, అది డేవిడ్ స్థితిని బట్టి ఉంటుంది. %=జదీ% అభిమానులు ఆశగా ఎదురుచూస్తున్న ఈ ఫైనల్ మ్యాచ్‌లో జట్టు ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటుందో చూడాలి!

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..